
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం 18 మే 2026
పేజీలు : 8



# పండ్ల రూపంలో తీపి విషం.. కృత్రిమ పండ్ల దందా..

- ఒక కృత్రిమ పండు.. వంద రోగాలు..!
- లాభాల వేటలో.. ప్రజల ప్రాణాలతో చెలగాటం..!
- నిమ్మకు నీరెత్తిన ఆహార భద్రతా అధికారులు.. వ్యాపారులకు వరం..!
- కాల్షియం కార్బైడ్ దందా.. రంగు పెరిగి.. రుచి పోయి అనారోగ్యం వచ్చే..
- భయంకరమైన కెమికల్స్ ప్రజల ప్రాణాల మీదకు..




**చండూరు, మే 17 (జనంసాక్షి)**
ప్రస్తుతం మామిడి పండ్ల సీజన్ రావడంతో మార్కెట్లన్నీ కళకళలాడుతున్నాయి. అయితే, ఈ పండ్ల వెనుక ఒక భయంకరమైన నల్లటి వ్యాపార కోణం దాగి ఉంది. సహజంగా పండాల్సిన పండ్లను, కేవలం రాత్రికి రాత్రే లాభాలు పిండుకోవడం కోసం వ్యాపారులు అనుసరిస్తున్న అడ్డదారులు సామాన్య ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. నోట్లోకి వెళ్తున్న ప్రతి పండూ ఒక తీపి విషంగా మారుతోంది. వ్యాపారులు పండ్లను త్వరగా మగ్గబెట్టడానికి 'కాల్షియం కార్బైడ్' అనే అత్యంత ప్రమాదకరమైన రసాయనాన్ని యథేచ్ఛగా ఉపయోగిస్తున్నారు. ఈ రసాయనాన్ని వాడటం వల్ల పండ్లు పైకి పచ్చగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. కానీ లోపల మాత్రం అస్సలు పక్వానికి రావు. ఇలా మగ్గబెట్టిన పండ్లకు సహజమైన రుచి, వాసన, నాణ్యత అస్సలు ఉండవు. భయంకరమైన కెమికల్స్ కాల్షియం కార్బైడ్‌లో ఉండే ఆర్గానిక్ ఫాస్ఫరస్, ఆర్సెనిక్ వంటి హానికర మూలకాలు మానవ శరీరంలోకి చేరి నెమ్మదిగా ప్రాణాలు తీస్తాయి. ఈ కృత్రిమ పండ్లను భుజించడం వల్ల కలిగే అనర్థాలు భయంకరంగా ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు. నోటి పూత రావడం, గొంతులో మంట. చర్మంపై దద్దుర్లు, దురదలు రావడం జరుగుతుంది.

**దీర్ఘకాలిక ప్రమాదాలు:**
లివర్, కిడ్నీలు ఫెయిల్. ఈ కెమికల్స్ శరీరంలోకి చేరడం వల్ల జీర్ణాశయం, కాలేయం, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతింటాయి. నాడీ సంబంధిత వ్యాధులు రావడం, జ్ఞాపకశక్తిని కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీర్ఘకాలంలో ఇవి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీసే ప్రమాదం వంద శాతం ఉంది అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్కెట్లలో నిత్యం తనిఖీలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆహార భద్రతా అధికారులు పూర్తిగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సీజన్ ప్రారంభంలో ఒకటి రెండు చోట్ల నామమాత్రపు దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికారుల చూసీచూడనట్లు వ్యవహరించే వైఖరి, వారి మౌనం.. అక్రమ వ్యాపారులకు వరంగా మారింది. దీంతో వారు ఇష్టారాజ్యంగా రసాయన పండ్లను విక్రయిస్తూ.. ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నారు.




**వినియోగదారుడా.. అప్రమత్తంగా ఉండూ..!**
పండ్లు కొనేముందు వినియోగదారులు రంగు చూసి మోసపోకూడదు. అతిగా పచ్చగా, ఎక్కడా మచ్చ లేకుండా ఉండే పండ్ల పట్ల అనుమానం పెంచుకోవాలి. ఆరోగ్యకరమైన పద్ధతిలో పండిన పండ్లనే ఎంచుకోవాలి. అదే సమయంలో, ప్రభుత్వ యంత్రాంగం కూడా తక్షణమే నిద్ర మత్తు వీడి స్పందించాలి. మార్కెట్లలో ముమ్మర తనిఖీలు చేపట్టి, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న కాసుల కక్కుర్తి వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



# సకాలంలో స్పందన..
## ఐకేపీ కేంద్రంలో తప్పిన ముప్పు
### తప్పిన అగ్ని ప్రమాదం సకాలంలో స్పందించిన పంచాయతీ సిబ్బంది

**మాడుగులపల్లి,మే 17 ( జనంసాక్షి):**
మండల కేంద్రంలో ఆదివారం ఒక పెద్ద అగ్ని ప్రమాదం తృటిలో తప్పింది స్థానిక ఐకేపీ (ఎఐఖ) ధాన్యం కొనుగోలు కేంద్రం పక్కనే ఉన్న ఒక బావిలో గుర్తుతెలియని వ్యక్తులు మంట పెట్టడంతో ఒక్కసారిగా ప్రమాదం చెలరేగింది ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రతకు తోడు ఈదురు గాలులు వీస్తున్నాయి ఈ క్రమంలో ఆదివారం కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బావిలో నిప్పు పెట్టారు బావిలో ఉన్న ఎండుటాకులు, చెత్తకు ఆ నిప్పు అంటుకుని ఒక్కసారిగా విపరీతమైన మంటలు పైకి ఎగసిపడ్డాయి. ఈ మంటలు పక్కనే రైతులు విక్రయానికి తెచ్చిన ఐకేపీ వద్ద కుప్పల వైపు వేగంగా వ్యాపిస్తున్న విషయాన్ని గమనించిన ఒక స్థానిక యువకుడు వెంటనే గ్రామ పంచాయతీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మిగతా 2లో

# టీజీ ఈఏపీసెట్ 2026 ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రతిభ


G.SREENIKA

**సూర్యాపేట(జనంసాక్షి):**
ఆదివారం వెలువడిన టీజీ ఈఏపీసెట్ 2026 ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జీ.శ్రీనిక రాష్ట్రస్థాయిలో 88వ ర్యాంక్ సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. మొత్తం 269 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో సగం మంది విద్యార్థులు 30 వేల లోపు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. 5 వేల ర్యాంక్ లోపు 21 మంది, 10 వేల ర్యాంక్ లోపు 42 మంది, 25 వేల ర్యాంక్ లోపు 94 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి విజయపథంలో నిలిచారని ఆనందం వ్యక్తం చేశారు. జి.శ్రీనిక 88వ ర్యాంక్ , ఎస్ కె నేహా 145వ ర్యాంక్ , ఎస్.అసువర్ధన్ రెడ్డి 562, ఎం.రితిన్ శెట్టి 590, ఎన్.సాయిరిత్విక్ 897, వి.గౌతమ్ కుమార్ 1157, డి.సిరి 2625, జె.మానస 2723, వై.హరినాశర్మ 2724, సిహెచ్.శివకుమార్ 2857, పి.జస్వంత్ 2887, జీ.వంశీ 3720, కె.సంతోష్ 3948, ఎన్ క్రిష్కా 4117, కె.లిఖిత 4296,జి.రంజిత్ 4323, ఏ.నాగ నక్షత్ర 4353, పి.అభినవ్ రెడ్డి 4700, బి.మన్విత్ రెడ్డి 4782, ఎం.హర్షిత 4794, జి.మనోవర్షిత 4982వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. తమకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ కుట్ర

- రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు
- డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మాపురం మహేందర్ రెడ్డి

**రామన్నపేట, మే 17 (జనంసాక్షి):**
మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో వడ్ల కొనుగోలు విషయంలో ప్రతిపక్ష పార్టీ నాయకుల వ్యవహార శైలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే విధంగా, రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నంగా ఉందని డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మాపురం మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదివారం మండల విలేకరులతో ఆయన మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎప్పటికప్పుడు నియోజకవర్గంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు పరిస్థితులను అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుని అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో 48 గంటలలోనే డబ్బులు జమ చేస్తుందని తెలియజేశారు. మండలంలోని ఏ గ్రామంలో లేనిది ఇంద్రపాలనగరం గ్రామంలో రాస్తారోకోలు, ధర్నాల పేరుతో ఎందుకు అలజడులు సృష్టిస్తున్నారని మండల ప్రజలు గ్రహించాలని కోరారు. ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో రెండు కొనుగోలు కేంద్రాలను



ఏర్పాటు చేసి సాఫీగా దాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మిగతా 2లో



## సేవానిరతి చాటిన 2002 పదోతరగతి విద్యార్థులు

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కారేపల్లి, మే17(జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతురాలి కుటుంబానికి పదోతరగతి 2002 బ్యాచ్ విద్యార్థులు అండగా నిలిచారు. సింగరేణి మండలం, మాదారం నిరుపేద కుటుంబానికి చెందిన బత్తుల భాగ్యలక్ష్మి కూలీ పనులకు వెళ్తూ ఇటీవల కొత్తలింగాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె మరణితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో నెట్టివేయబడింది. మృతురాలు భాగ్యలక్ష్మికి వరుణ్, కీర్తన అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మృతురాలి కుటుంబ నేపథ్యం తెలుసుకున్న 2002 బ్యాచ్ పదో తరగతి మిత్ర బృందం సాయం చేయటానికి ముందుకు వచ్చి రూ. 16వేల ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. దానితో పాటు ఇద్దరు పిల్లలు పదో తరగతి పూర్తి అయ్యేంత వరకు వారికి కావల్సిన పుస్తకాల ఖర్చులను తామే భరిస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి తోడుగా నిలిచిన పూర్వ పదోతరగతి విద్యార్థులు సేవాభావాన్ని గ్రామస్తులు కొనియాడారు.

## భారీ క్రేన్ వాహనం బోల్తా డ్రైవర్ మృతి

**కారేపల్లి, మే 17 (జనంసాక్షి) :** క్రేన్ వాహనం బోల్తా పడి డ్రైవర్ రాజేష్(40) మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం గాంధీనగర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెల్పిన వివరాలు ప్రకారం టేకులపల్లి మండలం తడికలపూడి గ్రామం నుండి ఖమ్మంకు తరలి వెళ్తుండగా గాంధీనగర్ పెట్రోల్ బంక్ సమీపంలో వాహనం టైర్ పేలి పోయింది. దీంతో అదుపుతప్పిన వాహనం బోల్తా పడటంతో డ్రైవర్ రాజేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు వాహనం పై ఉన్న క్రేన్ యాజమాని సిహెచ్. రామకృష్ణ ఫోన్ నెంబర్ కు విషయం తెలిపారు. నెల రోజు క్రితమే కొత్తగూడెంకు చెందిన రాజేష్ ను క్రేన్ డ్రైవర్గా నియమించినట్లు ఓనర్ రామకృష్ణ తెలిపారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని విచారణ చేశారు.





## మోడల్ స్కూల్ పరీక్ష ఫలితాలు విడుదల

**కారేపల్లి, మే17(జనంసాక్షి):** తెలంగాణ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన ఎంట్రన్స్ ఫలితాలు ఆదివారం విడుదలైనట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్కుమార్ ఎలియట్ తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశాలకు అర్హత సాధించిన విద్యార్థుల జాబితా ను మోడల్ స్కూల్ నోటీస్ బోర్డుపై ఉంచటం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులు టీసీ, స్టడిసర్టిఫికెట్, కులం ధృవీకరణ, ఆధార్ కార్డు జిరాక్సులు, రెండో పాస్ ఫోటోలతో పాఠశాలను సందర్శించాలని ప్రిన్సిపాల్ కోరారు. నిర్ణిత గడువు లోపే ప్రవేశాలు కల్పన ఉంటుందని తర్వాత మెరిట్ ప్రకారం ఇతర విద్యార్థులకు ప్రవేశాలు కల్పించటం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ కుట్ర

గ్రామ సర్పంచ్ మరియు బీఆర్ఎస్ నాయకులు రైతులకు ఇబ్బంది కలగకుండా అధికారులకు సహకరించాల్సింది పోయి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను, మండల కాంగ్రెస్ నాయకులను రాస్తారోకోలు, ధర్నాలు చేసి బద్నాం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఈ సంఘటనలను ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని అన్నారు. మరొకసారి వడ్ల కొనుగోలు విషయంలో గ్రామ రైతులను గందరగోళం సృష్టించే విధంగా వ్యవహరిస్తే ప్రతి చర్య కఠినంగా ఉంటుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి తిమ్మాపురం మహేందర్ రెడ్డి హెచ్చరించారు.



## పశ్య రామిరెడ్డి అంకితభావం మరవలేనిది

### సిపిఐ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** స్వాతంత్ర్య సమరయోధుడు ప్రముఖ సిపిఐ నాయకుడు పశ్య రామిరెడ్డి ఉద్యమ స్ఫూర్తి, అంకిత భావం మరువలేనిదని సిపిఐ సీనియర్ నాయకుడు ఎం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో పశ్య రామిరెడ్డి వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. పశ్య రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఈ ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం చేసిన ప్రముఖ నాయకుడు రామిరెడ్డి అన్నారు. నమ్మిన సిద్ధాంతం ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు రామిరెడ్డి అని తెలిపారు. సిపిఐ పార్టీ నాయకుడిగా పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిజాయితీతో నిబద్ధతతో పనిచేశారన్నారు. రామిరెడ్డి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి ఇస్తాయని, ఆయన ఆశయాల సాధన అతనికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, సోమగాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న, చేన్నగాని సైదులు, యల్లావుల రమేష్, జక్కుల రమేష్, మామిడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

**సూర్యాపేట(జనంసాక్షి):** సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పోటీ చేస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కుక్కడపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసి మాట్లాడారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని గెలిపించి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, రాచర్ల వెంకటేశ్వరరావు, పాల్వాయి రవీందర్, తల్లాడ ప్రవీణ్, రాచర్ల ప్రేమలత, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి సుధారాణి, గుండా సుధా మాధురి, దేవరశెట్టి ఉమారాణి, తెల్ల పల్లవి తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం

**మునుగోడు, మే 17,( జనం సాక్షి)** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 18వ తేదీ సోమవారం అధికారులు ప్రజాప్రతినిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సమావేశానికి మునుగోడు మండలంలోని మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు.

## సకాలంలో స్పందన.. ఐకేపీ కేంద్రంలో తప్పిన ముప్పు



సమాచారం అందిన వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది అత్యంత వేగంగా స్పందించారు ట్రాక్టర్ నీళ్ల ట్యాంకర్తో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపు చేశారు పంచాయతీ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఐకేపీ సెంటర్లోని వడ్ల కుప్పలు సురక్షితంగా మిగిలాయి దీంతో రైతులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు పంచాయతీ విజ్ఞప్తిఈ సంఘటనపై గ్రామ పంచాయతీ అధికారులు స్పందిస్తూ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు వేసవి కాలంలో చిన్న అగ్గిపుల్ల అయినా క్షణాల్లో పెను ప్రమాదానికి దారితీస్తుందని, ఇలాంటి బాధ్యతారాహిత్యమైన పనుల వల్ల భారీ నష్టం జరుగుతుందని హెచ్చరించారు ఐకేపీ సెంటర్లలో రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటలు ఉన్నాయని, ఎవరూ కూడా ఐకేపీ సెంటర్లు, గడ్డివాములు, ఎండిన పొలాల పరిసరాల్లో నిప్పు పెట్టడం లాంటి పనులు చేయకూడదని కోరారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటూ నిప్పు విషయంలో అత్యంత జాగ్రత్తలు వహించాలని విజ్ఞప్తి చేశారు.

## బొప్పని రవికుమార్ - దివ్యావాణి దంపతులను ఆశీర్వదించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

### పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

### మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ నివాసానికి విచ్చేసిన ప్రముఖులు

**మాడ్గులపల్లి, మే 17 (జనం సాక్షి):** ఇటీవల వివాహ బంధంతో ఒకటైన నూతన వధూవరులు బొప్పని రవికుమార్ - దివ్యావాణి (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) దంపతులను రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం ప్రత్యేకంగా విచ్చేసి ఆశీర్వదించారు మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన మాలమహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ సోదరుడు రవికుమార్ వివాహం ఇటీవల అంగరంగ వైభవంగా జరిగింది వివాహ సమయంలో అత్యవసర అధికారిక కార్యక్రమాలు, నిరంతర బిజీ షెడ్యూల్ కారణంగా మంత్రి హాజరుకాలేకపోయారు ఈ నేపథ్యంలో, బొప్పని నగేష్కు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం తోపుచర్ల గ్రామంలోని నగేష్ గృహానికి స్వయంగా విచ్చేశారు నూతన వధూవరులపై అక్షింతలు వేసి దీవించారు మంత్రి రాకను పురస్కరించుకుని మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, దళిత, అంబేద్కర్, ప్రజాసంఘాల నేతలు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మంత్రి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్తో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పాల్గొన్నారు వారు నూతన వధూవరులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు



అందించి ఘనంగా సన్మానించారు వీరి వైవాహిక జీవితం నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో, అన్యోన్యంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ శుభకార్యంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ రాజు, ప్రముఖ అంబేద్కరిస్టులు డా. జాడీ రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వల్లపుదాస్ సతీష్ కుమార్, ఎకుల రాజారావు, మాలమహానాడు జిల్లా నాయకులు యేకుల సురేష్, మేడ సైదులు, తోపుచర్ల మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, ఉపసర్పంచ్ వల్లెపు నరేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గౌని నిరంజన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదుగుల శ్రీనివాస్, చింతమళ్ళ ఆనంద్ కుమార్, అభినవ్, మిసాల నాగేందర్, రెడ్డిమల్ల రవి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, పాస్టర్ వేముల రాము, షేక్ ఖలీల్ పాషా, మంగ అంజి, బొప్పని లక్ష్మయ్య, బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు తన సోదరుడి వివాహాన్ని పురస్కరించుకుని, నవదంపతులను ఆశీర్వదించేందుకు విచ్చేసిన మంత్రికి, చీఫ్ విప్కు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు మరియు ప్రజాసంఘాల నాయకులకు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నికల వాగ్దానాలను విస్మరించిన మంత్రి, ఎమ్మెల్యే

## మూడేళ్లయినా ముందుకు సాగని తోపుచర్ల లిఫ్టు పనులు

## రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి డిమాండ్



**మాడ్గులపల్లి, మే 17 (జనంసాక్షి):** అమలుకు సాధ్యం కాని హామీలు, అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో మూడేళ్లు గడిచినా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల లిఫ్టు పనులు అంగుళం కూడా ముందుకు సాగడం లేదని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు ఆదివారం ఉమ్మడి తోపుచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని 14వ ఎత్తిపోతల పథకం రెండవ బావి వద్ద అసంపూర్తిగా ఉన్న తోపుచర్ల లిఫ్టు పనులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక రైతులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ వైస్ ఎంపిపి జెర్రిపోతుల రాములు గౌడ్‌లతో కలిసి నవీన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు గత మూడేళ్ల క్రితం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ, డి-40 కాలువల చివరి ఆయకట్టు పరిధిలోని తోపుచర్ల, పుచ్చాకాయలగూడెం, గణపతివారిగూడెం, దేవతలబావిగూడెం, బొమ్మకల్లు తదితర గ్రామాలలోని చెరువులు, కుంటలను నింపాలని నిర్ణయించిందన్నారు. తద్వారా కొత్తగా రెండు వేల ఎకరాల భూములను స్థిరీకరించేందుకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కోరిక మేరకు తోపుచర్ల లిఫ్టును మంజూరు చేస్తూ నిధులు కూడా విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు ఆ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికలలో ప్రజలను మోసగించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ, తోపుచర్ల లిఫ్టు పనులు చేపట్టడంలో పూర్తి నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు ఫలితంగా లిఫ్టు పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారాయని విమర్శించారు నాడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాటి నల్లగొండ ఎంపీ, నేటి నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి, ప్రస్తుత మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డిలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు తోపుచర్ల లిఫ్టును పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని ప్రగల్భాలు పలికారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఒకవేళ ఏడాదిలోపు పనులు పూర్తి చేయని పక్షంలో రైతులు తమను చెట్టుకు కట్టివేయాలని కూడా నాడు ప్రకటించారని నవీన్ రెడ్డి గుర్తు చేశారు ఎన్నికలు జరిగి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు పూర్తి చేయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలను ఇప్పుడు ఏ చెట్టుకు కట్టివేయాలో వారిద్దరే నిర్ణయించుకోవాలని ఎద్దేవా చేశారు తోపుచర్ల ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గున్‌రెడ్డిగూడెం నుండి మంగాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 6 కోట్లు, తోపుచర్ల నుండి మాడ్గులపల్లి రహదారికి రూ. 3 కోట్లు, పుచ్చకాయలగూడెం నుండి మండల కేంద్రానికి వెళ్లే రహదారి నిర్మాణానికి రూ. 1 కోటి నిధులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంజూరు చేసినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు పత్రికల్లో ప్రకటించి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు రోడ్డు నిర్మాణ పనుల ఊసే లేదని ఆరోపించారు కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో కొత్తగా ఒక్క పైసా నిధులు తీసుకురాకుండా, కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్నా తక్షణమే తోపుచర్ల లిఫ్టు పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, ప్రభుత్వం మెడలు వంచైనా లిఫ్ట్ పనులను పూర్తి చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయరాపు వెంకన్న, నన్నెబోయిన రమేష్, తంగేళ్ల సీతారాంరెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, పోతురాజు యాదయ్య, మాడ్గుల చుక్కయ్య, నిమ్మల సీతారాంరెడ్డి, మంచికంటి అమృతరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రషీద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పేద ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యం

**సూర్యాపేట(జనంసాక్షి):** సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్యులందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్, శ్రీవాసవి సేవాసమితి సభ్యులు బెలిదే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పట్టణ ఆర్యవైశ్య ఎన్నికల సందర్భంగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. వారికి అందాల్సిన ఫండ్స్ సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేద ఆర్యవైశ్య కుటుంబాల కోసం ప్రత్యేకంగా కర్మకాండ ప్రాజెక్టును అమలు చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పట్టణ ఆర్యవైశ్య సభ్యులందరూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల సత్యనారాయణ, నూనె సత్యనారాయణ, కందిబండ చంద్రశేఖర్, మొర్రిశెట్టి కోటేశ్వరరావు, సోమా ప్రవీణ్, సుమన్ వెంకన్న, చల్లా సత్యనారాయణ, ఉప్పల శ్రవణ్, గుండా శరత్ కుమార్, రాచకొండ శ్రీనివాస్, బొల్లం సురేష్, బెలిదే వెంకటేశ్వర్లు, బెలిదే అంజయ్య, లక్ష్మయ్య, వేంశెట్టి మధు, పైడిమర్రి కేశవులు, పాలవరపు నరసింహారావు, చందా రాజశేఖర్, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి కృషి



**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రేషన్ డీలర్ ఉప్పలంచు కృష్ణ కోరారు. ఆదివారం సూర్యాపేట పట్టణ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఉప్పలంచు కృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతే సంఘ బలమని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటానని, సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. యువతకు ప్రోత్సాహం, పేద ఆర్యవైశ్య కుటుంబాలకు సహాయం, విద్యార్థులకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానన్నారు. సంఘ అభివృద్ధి కోసం పారదర్శకంగా పని చేస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సభ్యుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నమిలిపురి నరేందర్, కోటగిరి శ్రీనివాస్, గోరంట్ల సంపత్, చిత్తలూరి శ్రీధర్, చంద్రశేఖర్, చంద రాజశేఖర్, కర్నాటి నరసింహారావు, రంగయ్య, భిక్షం, శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లికి మంగళహారతులు

**కనగల్లు, మే 17 (జనంసాక్షి)** మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ఆదివారం ఆలయ అర్చకులు మంగళ హారతులతో భక్తులకు దివ్యదర్శనం గావించారు. ఆదివారం రోజు కావడంతో భక్తులు ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారి రూపాన్ని తరించి మంత్రముగ్ధులైనారు. చీర సారెలు, ఒడి బియ్యం, పట్టు వస్త్రాలను సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆలయ ప్రధాన అర్చకులు నాగ అమ్మవారికి ప్రాత :కాలంలో నిజ అభిషేకం చేసి పూలమాలలతో దివ్యంగ అలంకరణ చేసి బాల భోగ నివేదన భావించారు. ఆలయ అర్చకులు ఫణికుమార చార్యులు ఉన్నారు.





# సేవామార్గంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న శ్రీనివాస్

**సూర్యాపేట(జనంసాక్షి):** సమాజ సేవే జీవిత లక్ష్యంగా కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్న అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ పెరుమాళ్ళ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టుకుంటూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తి పెరుమాళ్ళ శ్రీనివాస్ అని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా సేవలను గుర్తు చేసేలా పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని, మదర్ థెరిస్సా చూపిన మానవతా మార్గంలో అవసరమైన వారికి సహాయం అందిస్తున్నారని అన్నారు. సహాయం కోసం ఎవరు వచ్చినా తన వంతు చేయూతను అందిస్తారని పేర్కొన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు భారీ కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానించారు.

# కాంట్రాక్టర్ల తీరు మార్చుకోవాలి

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

**బీబీనగర్ (జనంసాక్షి):** గ్రామాల్లో చేపట్టే నిర్మాణాలకు సంబంధించి పాలక వర్గాలకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు తమ తీరును మార్చుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్లు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకిర్యాల గ్రామంలోని గతంలో సుమారు 78 లక్షల హెచ్ఎండియ నిధులు మంజూరు అయ్యాయని, పనులు ప్రారంభించే విషయంలో కాంట్రాక్టర్లు కనీసం గ్రామ పాలకవర్గానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారని అన్నారు. పనుల విషయంలో ఎలాంటి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా నాసిరకంగా చేస్తున్నారని, పనుల నాణ్యత పట్ల ప్రశ్నించినప్పటికీ ఏమాత్రం స్పందించకుండా కాంట్రాక్టర్లు పనులు చేపడుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్లు ఇకనైనా పాలకవర్గాన్ని సంప్రదించి గ్రామంలోని పనులు చేపట్టాలని అన్నారు.



# మానవత్వం చాటుకున్న కేవీఎస్ ఫౌండేషన్..

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



చండూర్, మే 17 (జనంసాక్షి)
చండూర్ మున్సిపాలిటీ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక నివాసి కొమ్మోజు లింగాచారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శని వారం రోజు కన్నుమూశారు. ఆయన మరణవార్త విన్న కెవిఎస్ ఫౌండేషన్ చైర్మన్ కర్నాటి విద్యాసాగర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుడి పేదరిక పరిస్థితిని తెలుసుకున్న ఆయన తక్షణమే స్పందించి, తన ఫౌండేషన్ తరపున రూ. 10,000 (పది వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. కర్నాటి విద్యాసాగర్ ఆదేశాల మేరకు ప్రతినిధి గంజి వెంకటేశం ఈ రోజు మృతుడి నివాసానికి వెళ్ళి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సదరు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి విద్యాసాగర్ గారు ఫోన్ ద్వారా మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు సంకోజు గిరీష్, తిరుపతి, కృష్ణ, అనూష, శ్రీకాంత్ తదితరులు పాల్గొని లింగాచారి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేస్తూ, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బచ్చోడులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

### పదవ తరగతి బచ్చోడులో మొదటి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం



తిరుమలాయపాలెం మే 17 (జనంసాక్షి )
పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను పరస్పరం పంచుకున్నారు. చాలాకాలం తర్వాత కలుసుకున్న స్నేహితులు ఆత్మీయంగా మాట్లాడుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. గురువుల సేవలను స్మరించుకుంటూ, వారి మార్గదర్శకత్వం తమ జీవితాలలో ఎంతగానో దోహదపడిందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం స్నేహపూర్వక వాతావరణంలో సాగి, పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది. 10 సంవత్సరాల గురువులను ఒక చోటికి చేర్చి వారిని సన్మానించడం ఆనందాన్నిచ్చిందని విద్యార్థులు సంతోషాన్ని పంచుకున్నారు 1992 నుండి 2002 వరకు మొదటి బ్యాచ్ 10వ తరగతి మానుండే మొదలు కావడం చాలా సంతోషకరంగా ఉన్నదని పూర్వ విద్యార్థులు సంతోషించారు. ఈ కార్యక్రమంలో గురువులు జ్యోతిబాస్ రమణ రావు చంద్రశేఖర్ సుగుణబాయి స్వర్ణలత లత జ్యోతి ఉపేందర్ సార్ సాయిరాం దేవి వాణిశ్రీ గురువులు పాల్గొన్నారు పూర్వ విద్యార్థులు గొర్రెపాటి రమేష్, శ్రీను గొర్రెపాటి నగేష్, బాబు, పుల్లయ్య, రంగారావు, ఉపేందర్, వల్లపు రవి, ఉమా, జ్యోతి,రమణ,హరిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



సంస్థాన్ నారాయణపురం మే 17. (జనంసాక్షి): ప్రజల గుండెచప్పుడు వినిపించే తెలంగాణ ప్రజానాట్య మండలి 4 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు, కార్మిక, కూలి, బడుగు బలహీన వర్గాల గొంతుకగా ప్రజానాట్యమండలి ఎన్నో దశాబ్దాలుగా ఉద్యమ బాటలో నడుస్తుందన్నారు. సామాజిక అన్యాయాలపై కళారూపాలతో ప్రశ్నించే శక్తి ప్రజానాట్యమండలి దేనని కొనియాడారు. నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈనెల 25 26 తేదీల్లో హైదరాబాద్ నగరంలో జరిగే రాష్ట్ర మహాసభలకు కళాకారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసి ప్రజాసంస్కృతిని కాపాడాలని గ్రామ గ్రామాన విప్లవ గీతాలు మారిమోగా చేయాలని పిలుపునిచ్చారు. మహాసభల్లో బుర్రకథలు, డప్పు, కళారూపాలు విప్లవ నృత్యాలు, ప్రజా గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. కలల ద్వారా ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ సామాజిక చైతన్యం కల్పించడంలో ప్రజానాట్యమండలి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంస్కృతి పరిరక్షణతో పాటు సామాజిక మార్పు కోసం ప్రజానాట్యమండలి నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షుడు కలకొండ సంజీవ, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ప్రజానాట్యమండలి నాయకులు పల్లె గోపాల్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి పందుల యాదగిరి, సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేసిడి నరేందర్ రెడ్డి, మాధవులు, మోగుదాల సత్తయ్య, అంతటి కృష్ణ, బైకని రాజు, నవీన్ ,మహేష్ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకో టౌన్‌కు వ్యతిరేకంగా దేశ్‌ముఖి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

### మైనింగ్ భూమిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దంటూ గ్రామసభలో నిరసన



భూదాన్ పోచంపల్లి, మే 17 (జనంసాక్షి):
మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో శనివారం అత్యవసర గ్రామసభను సర్పంచ్ దుర్గం జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. రావిరాల పరిధిలోని 265 సర్వే నంబర్లలో దేశ్‌ముఖి శివారులో గల 494 ఎకరాల మైనింగ్ భూమిని "ఏకో టౌన్" పేరుతో డంపింగ్ యార్డ్‌గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి, తమ గ్రామ పరిధిలో ఎకో టౌన్ ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేస్తూ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఉపసర్పంచ్ నూకల అశోక్ యాదవ్, వార్డు సభ్యులు దుర్గం మాధురి, చంద్రశేఖర్, దుర్గం లింగస్వామి, చింతపట్ల నరేందర్, దుర్గం మంగా, దేవేందర్, పోతుల శ్యామ్, ఉప్పునూతల సునీత వెంకటేష్, ఘనమోని కుమార్ యాదవ్, జక్కలి మహేశ్వరి, శంకర్ యాదవ్, ఇరుగు రాములు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శివరాజు కుటుంబానికి సర్పంచ్ రవీందర్ రెడ్డి ఆర్థిక సాయం

భూదాన్ పోచంపల్లి, మే 17 (జనం సాక్షి):
మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాజన్న శివరాజు అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమిరె కిరణ్, మాజీ ఉప సర్పంచ్ సుర్వి, కాటం రాజు గౌడ్, సామ జంగా రెడ్డి, కాటేపల్లి బచ్చయ్య గౌడ్, కళ్లెం జంగా రెడ్డి, కొమిరె యాదయ్య, ఎల్ల సహదేవ్, అమనగంటి రమేష్, గుడుగుంట్ల మధు తదితరులు పాల్గొన్నారు.



## సిమెంటు బల్లాలలు ,ఏర్పాటు

నేరేడుచర్ల( జనంసాక్షి)
మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం ఏడో వార్డులోని ప్రధాని కూడలి వద్ద, ఏడవ వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి శేఖర్ సహకారంతో మరియు మలిగిరెడ్డి సైదిరెడ్డి ఝాన్సీ , జంగిలి ఝాన్సీ వీరయ్య, వారి యొక్క కుటుంబం సభ్యుల జ్ఞాపకార్థం, రామాలయం దగ్గర, బస్తీ దవఖాన ,ప్రధాన కూడలిలో 51 వేల రూపాయల,18 సిమెంటు బల్లాలను ,ఏర్పాటు చేశారు.



## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

యాదగిరిగుట్ట మే 17 (జనంసాక్షి)
తమపై అకారణంగా దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పాత గుండ్లపల్లి గ్రామ నాయకులు తాళ్ల లక్ష్మారెడ్డి తాళ్ల భాస్కర్ రెడ్డి తదితరులు కోరారు. పాత గుండ్లపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఒక ఊరేగింపు విగ్రహాన్ని వేరేచోట పెట్టాలని తాము భావిస్తే ఒక నాయకుడు తన వెంట కొంతమందిని తీసుకొని వచ్చి తమను దుర్భాషలాడుతూ, తమపై దాడి చేశారని ఆరోపించారు. అకారణంగా తమపై దుర్భాషలాడుతూ తమపై దాడికి దిగిన ఆ నాయకుడు పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ మేరకు వారు పాతగుండ్లపల్లి హనుమాన్ దేవాలయం ఆవరణలో స్థానిక గ్రామ ప్రజలు పెద్ద మనుషులతో సమావేశం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో స్థానిక పెద్దమనుషులు నాయకులు ఉన్నారన్నారు.

## బుసిరెడ్డి పాండన్న తల్లి దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



నాగార్జునసాగర్ మే 17 ( జనంసాక్షి )
నాగార్జునసాగర్ నియోజకవర్గం, కొంపల్లి గ్రామ వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్త బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండన్న తల్లి బుసిరెడ్డి పుల్లమ్మ దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు మాజీ మంత్రి సూర్యాపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, అనంతరం బుసిరెడ్డి పాండన్న ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన డీజిల్. పెట్రోల్ ధరను తగ్గించాలి వట్టేపు సైదులు డిమాండ్

### డివైఎఫ్ఐ మండల కార్యదర్శి భావన ఆదినారాయణ

**మేళ్లచెరువు (జనంసాక్షి) :**
మండల కేంద్రంలో సిపిఎం. సిఐటియు ఆధ్వర్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశ ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారని వారు విమర్శించినారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఫలితాలు వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజలపై ఒకేసారి డీజిల్ . పెట్రోల్ . గ్యాస్. నిత్యావసర సరుకులు.ధరలను పెంచి సామాన్య ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారని వారన్నారు. దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రం పర్యటనకు వచ్చి దేశ ప్రజలు బంగారం కొనొద్దు ఏ వస్తువులు కొనొద్దు అని ప్రజల కు మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నాడని వారన్నారు. వెంటనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను తగ్గించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేయడం జరిగింది .
ఈ కార్యక్రమంలో సిపిఎం . సిఐటియు నాయకులు కార్యకర్తలు గుండు సైదులు, జీవనబోయిన అచ్యుతరావు, బావని ఆదినారాయణ, శీను, లక్ష్మీనారాయణ, రాంబాబు ,నరేష్, సీతయ్య ,చిరంజీవి, సైదా,తోకల శీను, శంకర్ ,జబ్బార్, పాలేల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## తొలి విడతలోనే 'స్టెమ్‌స్పార్క్' ప్రభంజనం

### తెలంగాణ ఇంజినీరింగ్, వ్యవసాయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఉన్నత విద్యా ప్రవేశ పరీక్షల సాధనలో తామేమీ తక్కువ కాదని నిరూపించారు శ్రీనగర్ కాలనీలోని 'స్టెమ్‌స్పార్క్ ప్రథమ శ్రేణి కళాశాల' విద్యార్థులు. తాజాగా విడుదలైన తెలంగాణ ఎంసెట్ ఇంజినీరింగ్, వ్యవసాయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు సంచలన విజయాలతో సరికొత్త రికార్డు సృష్టించారు. కళాశాల ప్రారంభించిన తొలి విడత విద్యార్థులతోనే, మొదటి ప్రయత్నంలోనే రాష్ట్ర స్థాయిలో అఖండ విజయాన్ని సొంతం చేసుకోవడం విశేషం. కేవలం 75 మంది పరిమిత విద్యార్థులతో నడిచిన ఈ తరగతిలో ఏకంగా 57 మంది విద్యార్థులు అర్హత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.




**ర్యాంకుల పంట..**
కళాశాలకు చెందిన విద్యార్థుల్లో 13 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 20 వేలలోపు ర్యాంకులు సాధించారు. వీరిలో సిహెచ్. వెంకటసాయి పవన్ 1013వ ర్యాంకుతో అగ్రస్థానంలో నిలవగా.. ఎమ్. నాగస్మిత (3604), కె. శ్రీకర్ (5478), సిహెచ్. గాయత్రి (9529), సిహెచ్. హిమజ (10914), బి. వెంకటమోహన్ తారక్ (11747), ఎమ్. అశ్రిత మహీ (12259), బి. బ్రాహ్మణి (14884), ఎ. హర్షిత (15140), ఎమ్. తరుణ్ సాయి (16181), బి. చరణ్య (16500), టి. షణ్ముఖ ప్రియ (17650), వై. దిలీష్ రెడ్డి (19904) ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారు.

**సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు**
పోటీ పరీక్షల్లో విజయమే లక్ష్యంగా మేము ఈ విద్యాసంస్థను స్థాపించామని స్టెమ్ స్పార్క్ కళాశాల డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు తెలిపారు. పరిమిత సంఖ్యలో విద్యార్థులను చేర్చుకుని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. కేవలం రాష్ట్ర స్థాయి పరీక్షలే కాకుండా, జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక సాంకేతిక విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల్లోనూ మన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లే లక్ష్యంగా మరింత క్రమబద్ధమైన ప్రణాళికతో బోధన అందిస్తామన్నారు. ఈ ఘన విజయం సాధించిన సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత ఇది వైద్య శిబిరానికి అపూర్వస్పందన

**హాలియా జనంసాక్షి మే 17**
ఆదిత్య కేర్ హాస్పిటల్‌లో ఉచిత కిడ్నీ వైద్య శిబిరం ఆదివారంవిజయవంతంగా నిర్వహించబడినది. నల్గొండ రివర్ హాస్పిటల్ మరియు స్థానిక ఆదిత్య కేర్ హాస్పిటల్ సంయుక్త సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ శిబిరం ద్వారా సుమారు 100 మందికి ఉచిత వైద్య పరీక్షలు మరియు సూచనలు అందించారు.శిబిరంలో డాక్టర్ నులక రవీందర్ రెడ్డి, డాక్టర్ సమత తూప్రాన్ నేతృత్వంలో రోగుల సమగ్ర పరిశీలన చేయగా, అందరికూ క్రియాటిన్, షుగర్ మరియు రక్తసంచారం (బీపీ) పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. శిబిరంలో బహిరంగంగా ఆరోగ్య సాధన పరిచయాలు, కిడ్నీ సంబంధిత వ్యాధుల తొలిఅంచనాలపై అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టారు.డాక్టర్లు తెలిపిన వివరాల ప్రకారం, కిడ్నీ వ్యాధులను ముందుగానే గుర్తించడం ద్వారా భవిష్యత్‌లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను మరియు చికిత్స ఖర్చులను తగ్గించవచ్చని హెచ్చరించారు. సరైన ఆహార నియమాలు, తగిన నీటి పానీయం, అల్కహాల్ను పరిమిత పరవర్తన, షుగర్ మరియు రక్తపోటు నియంత్రణ వంటి చర్యలు కిడ్నీ ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ముఖ్యమని మార్గదర్శక సూచనలు ఇచ్చారు.కార్యక్రమ నిర్వాహకులుగా చెన్ను వీరారెడ్డి, చెన్ను నర్సిరెడ్డి, రిక్కల ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొని సమన్వయం చేశారు. స్థానికుల నుండి ఈ సేవకు మంచి స్పందన లబ్ధి కాగా, నిర్వాహకులు భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాల నిర్వహణపై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.
ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా సమాజంలో ఆరోగ్య జాగరణ పెంపొందించడం, కాల్క్రమేణా కిడ్నీ రోగ నిరోధకతలో సానుకూల మార్పుకు తోడ్పడే అవకాశాలు లభించాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.



## ఘనంగా ప్రారంభమైన జింకలగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ

### క్రికెట్ క్రీడలను ప్రారంభించిన ఎస్ఐ కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం మే 17 (జనంసాక్షి)**
తిరుమలాయపాలెం మండలం లోని జింకలగూడెంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో రెండు నియోజకవర్గ స్థాయిలో డోర్నకల్ మరియు పాలేరు నియోజకవర్గస్థాయిలో నిర్వహిస్తున్న ఈ టోర్నీకి యువకులు, క్రీడాభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మరియు మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి టోర్నీని ప్రారంభించారు. అనంతరం ఆటగాళ్లతో కలిసి పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ.. "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి టోర్నీలు ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకువస్తాయి. ప్రస్తుతం డోర్నకల్, పాలేరు నియోజకవర్గ స్థాయిలో యువత క్రీడలపై చూపుతున్న ఆసక్తి అభినందనీయం. ఈ జింకలగూడెం ప్రీమియర్ లీగ్ కూడా భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయికి ఎదగాలి" అని ఆకాంక్షించారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలను అలవాటు చేసుకోవాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో క్రీడల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ఈ టోర్నీ యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, డోర్నకల్ ? పాలేరు నియోజకవర్గాల క్రీడాకారులకు పరస్పర పరిచయ వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్, గ్రేటర్గ్నాఫు చైర్మన్ సయ్యద్ ఇమామ్, గోల్ తండా సర్పంచ్ బానోత్ సుజాతబి అనిల్ కుమార్, భాగ్యలక్ష్మి కాటన్ మిల్ రేవూరి వెంకన్న, శ్రీ శ్రీనివాస రైస్ మిల్ ఇండస్ట్రీ పుసులూరి జయమ్మ, గ్రామ పెద్దలు షేక్ కరీం, సయ్యద్ సిలార్, మదర్, ఫయాజ్, షేక్ జబ్బార్, షేక్ నాగుల్ మీరా, బానోత్ ప్రసాద్, బానోత్ రమేష్, షేక్ నజీర్ మరియు జింకల గూడెం ప్రీమియర్ లీగ్ మేనేజ్మెంట్ సభ్యులు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## రాష్ట్ర కుమ్మరి సమావేశానికి బయలుదేరిన పోచంపల్లి నాయకులు

**భూదాన్ పోచంపల్లి, మే 17 (జనం సాక్షి):**
హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించనున్న రాష్ట్ర కుమ్మరి సంఘం కార్యవర్గ సమావేశానికి ఆదివారం భూదాన్ పోచంపల్లి మండలం నుంచి కుమ్మరి సంఘం నాయకులు పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా నుంచి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వంగూరి రాజు, మండల అధ్యక్షులు వంగూరి పెంటయ్య, పట్టణ అధ్యక్షులు సైదులు, మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ, యువజన సంఘం మండల అధ్యక్షులు వంగూరి పాండు, మీడియా విభాగం అధ్యక్షులు వంగూరి క్రాంతికుమార్, ఉద్యోగ విభాగం అధ్యక్షులు సిలువేరు శేఖర్, నాయకులు సిలువేరు నరసింహ, గంగదారి లక్ష్మణ్, వంగూరి బాలయ్య, పాండు, రమేష్, బాలరాజు, శేఖర్, అంజయ్య, శివశంకర్, రాము, బళ్లారి రాజ్‌కుమార్, బళ్లారి బిక్షపతి, భూషణ్, శనిగారం ఇస్తారి, గుండాల వెంకటేశం, నడికుడి దాసు, వీరయ్య, రాములు, గోస్కొండ రాజు, శంకరయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానతెలంగాణ లక్ష్యమే విద్యా వారోత్సవాలు

**ఖమ్మం కార్పొరేషన్, మే 17( జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు జరుపుకున్న విద్యా వారోత్సవాల లక్ష్యం జ్ఞాన రైజింగ్ తెలంగాణ లక్ష్యం లో భాగంగా విభిన్నమైన శైలిలో జరిగాయని ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు.ఆదివారంనాడు విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన క్రీడా సాంస్కృతికోత్సవంలో ఆయన సందేశాన్నిచ్చారు.ప్రతిరోజూ భిన్నంగా , జ్ఞాన వంతంగా వారోత్సవాలు , అధ్యాపకులకు, విద్యార్థులుకు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. రానున్న విద్యాసంవత్సరానికి అన్ని విధాలుగా వారోత్సవాలు తోడ్పడతాయని ఆకాంక్షించారు .ఈసందర్భంగా జాతీయ రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.అనంతరం కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతికోత్సవంలో విద్యార్థులు నృత్యాలతో అలరించారు.అధ్యాపకులు స్ఫూర్తివంతమైన గీతాలను ఆలపించారు.కార్యక్రమంలో వైస్



ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి,డా.సీహెచ్ శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి.వెంకన్న,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.సునంద , కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డా.బి.కవిత ,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య,డా.ధర్మయ్య,ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్ వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## జింకలగూడెంలో జేపీఎల్-2 ప్రీమియం లీగ్ ఘన ప్రారంభం

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
ఖమ్మం జిల్లా జింకలగూడెంలో నిర్వహిస్తున్న జేపీఎల్-2 ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలను మండల ఎస్సై కూచిపూడి జగదీష్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల అశోక్, బెల్లం శ్రీనివాస్, గ్రేటర్ ఇన్‌ఫ్రా ఛైర్మన్ సయ్యద్ ఇమాం, గోల్ తండా సర్పంచ్ బాణోత్ సుజాత అనిల్ కుమార్ పాల్గొన్నారు. భాగ్యలక్ష్మి కాటన్ మిల్‌కు చెందిన రేవురి వెంకన్న, శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీకి చెందిన జయమ్మ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామ పెద్దలు షేక్ కరీం, సయ్యద్ సీలర్, సయ్యద్ మదర్, సయ్యద్ పయాజ్, బాణోత్ ప్రసాద్, బాణోత్ రమేష్, షేక్ నజీర్ తదితరులు, మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొని పోటీల విజయవంతానికి శుభాకాంక్షలు తెలిపారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్

**కల్లూరు మే17(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ ఆదివారం కల్లూరు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన కాటమనేని వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా ఆయన దశదినకర్మ కార్యక్రమం వారి స్వగృహంలో ఆదివారం జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగంధర్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరుపట్టణ కమిటీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, చంద్రుపట్ల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులనుపరామర్శించారు .అదేవిధంగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను కలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, కాటమనేని బాబురావు, కాటమనేని వీరభద్రం, కాటంనేని కృష్ణారావు, చంద్రుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ వల్లభనేని భద్రయ్య, ప్రముఖ అడ్వకేట్ కాటమనేని రమేష్, టిడిపి నాయకులు జాస్తి శ్రీనివాసరావు, పలువురు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్

**బూర్గంపహాడ్ మే 17 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ తాటి వాణి, ఉపసర్పంచ్ మోహనరావులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కాలనీలో ప్రజలు రోడ్డు లేక నానా అవస్థలు పడ్డారని... ఎమ్మెల్యే చొరవతో సీసీ రోడ్డు మంజూరు కావడంతో నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అంతోటి కృష్ణలీల, ఉసిల్ల రాజేష్, పీఏసీఎస్ డైరెక్టర్ ఉండేటి గోవర్ధన్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోడ దివ్య, పంచాయతీ కార్యదర్శి ఎం.నాగిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సత్తా చాటిన విద్యార్థినులు

**ఖమ్మం కార్పొరేషన్ మే 17 ( జనంసాక్షి )**
టి జి ఎం ఆర్ జి సి ఖమ్మం గర్ల్స్?1 కళాశాల విద్యార్థినులు ఫలితాలలో విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షకు మొత్తం 62 మంది విద్యార్థినులు హాజరుకాగా, అందులో 41 మంది అర్హత సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారు. ఇంజినీరింగ్ విభాగంలో మొహమ్మద్ ఫర్జీన్ ఫిర్దోజ్ 21437 ర్యాంక్, షేక్ సన్నీ 22902 ర్యాంక్, షేక్ సైనా 31525 ర్యాంక్ సాధించగా, బైపిసి విభాగంలో షేక్ సమీనా ఫిర్దోస్ 15720 ర్యాంక్, సంపేట కుసుమ 19214 ర్యాంక్ సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చుండు అఖిల విద్యార్థినులను, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. క్రమశిక్షణతో కూడిన బోధన, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సిబ్బంది కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.కళాశాల సాధించిన ఫలితాలను ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం . డి. ముజాహిద్ ,జిల్లా ఇన్‌చార్జ్ అధికారి శ్రీనివాస్ రావు , ప్రాంతీయ లైజన్ కోఆర్డినేటర్ శ్రీమతి. ఎం. జె.అరుణ కుమారి , విజిలెన్స్ టీమ్ శ్రీ సీతా రాములు మరియు రవూఫ్ , జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ అఫ్రోజ్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎంసెట్‌లో ప్రతిభ చాటిన పల్లి కావేరి

**తిరుమలాయపాలెం మే 17 (జనంసాక్షి)**



తిరుమలాయపాలెం మండల పరిధి లోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన పల్లి సురేష్ వసంత ల కుమార్తె పల్లి కావేరి ఎంసెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచింది. తాజాగా విడుదలైన ఎంసెట్ ఫలితాల్లో ఆమె 1547 ర్యాంకు సాధించి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.
కుమార్తె సాధించిన విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మండలంలోని బంధువులు మరియు స్నేహితులు, పల్లి కావేరిని అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.మండల స్థాయిలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా కావేరి ప్రతిభపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఉన్నత ఆశయంతో ముందడుగు వేస్తే విజయం ఖాయమని నిరూపించిన పల్లి కావేరి, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు,



## భద్రాద్రి రామాలయ పరిసరాలలో అక్రమ బెల్ట్ షాపులు తొలగించాలి

### - తహసిల్దార్ కు వినతి...

**భద్రాచలం మే 17 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చుట్టు ప్రక్కల కొందరు అక్రమ మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయించడం వలన మద్యం సేవించిన వ్యక్తులు రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు, సందర్శకులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. మద్యం మత్తు లో దర్శనానికి వెళుతున్న వారిని ఆటంకం పరుస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, సందర్శకులు భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారిపైన ఉన్న భక్తితో మద్యం నిర్వాహకులను ఏమనలేని దుస్థితి వచ్చింది. ప్రభుత్వ అధికారులు దేవస్థానం చుట్టుపక్కల సూపర్ మార్కెట్ బజార్, గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన, అక్రమంగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మద్యం బెల్ట్ షాపులను భక్తులకు సందర్శకులకు ఇబ్బంది లేకుండా తొలగించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అలవాల రాజా మాదిగ శనివారం స్థానిక తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.

## బోరు పాయింట్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్

రాజుపేట కాలనీ, విజయపూరి కాలనీ లలో ములకలపల్లి సర్పంచ్ కొరస చంద్రలేఖ బోర్ పోయింట్ లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ కొత్త బోరుపాయింట్లు వేయటం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పనులు పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి త్వరగా తీసుకు రావాలని ఈ సందర్భంగా సర్పంచ్ కొరసా చంద్రలేఖ కోరినారు. ఉప సర్పంచ్ లలితారావుతోపాటు వార్డు సభ్యులు జంపాల రమణ, ముదిగొండ శీను పాల్గొన్నారు



# ముమ్మరంగా టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు



**మాడుగులపల్లి, మే 17 (జనంసాక్షి):** జర్నలిస్టుల వృత్తి నిర్వహణ రోజురోజుకు సంక్లిష్టమవుతున్న తరుణంలో, ఎదురవుతున్న ఆటుపోట్లను తట్టుకుని సమస్యలను పరిష్కరించుకోవడానికి పాత్రికేయులంతా సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీయూడబ్ల్యూజే నాయకులు పిలుపునిచ్చారు ఆదివారం నాడు మాడుగులపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (జెచిఏ – ఎఏజ) మండల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు విలేకరులు హాజరై ఉత్సాహంగా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాడుతూ అనేక సత్ఫలితాలను విజయాలను సాధించిన ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే అని కొనియాడారు మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర శాఖలతో కలుపుకొని జాతీయ స్థాయిలో అతిపెద్ద సంఘంగా విస్తరించిన టీయూడబ్ల్యూజే, నిరంతరం విలేకరుల పక్షాన నిలిచి పోరాడుతోందని గుర్తుచేశారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విలేకరుల అక్రిడేషన్ సౌకర్యం, బస్సు పాసులు, ఇండ్ల స్థలాల సాధన కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని, పాత్రికేయుల హక్కుల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు షేక్ రసూల్, దర్శనం రాంబాబు, పోదిల నాగరాజు, షేక్ మౌలాలి, వల్లపుదాసు రమేష్, తిరుమలేష్, గంట రవి, బొంగర్ల శ్రీను, బొల్లికొండ సైదులు, రామకృష్ణ, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## ఏపిఎం విజయలక్ష్మి

**దేవరకొండ, మే 17(జనం సాక్షి )** గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా స్థిరపడి, స్వయం ఉపాధితో అభివృద్ధి చెందడమే ముఖ్య లక్ష్యం అని మండల సమాఖ్య ఏపిఎం విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం సీనియర్ సిఆర్పిలు దేవరకొండ పట్టణంలో ఉన్న మహిళ సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు, వివో ఏ లకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ సంఘాలు ప్రతినెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకొని, ఆర్థికపరమైన లావాదేవీలను పక్కాగా సమీక్షించుకోవడంపై మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. గ్రామ సంఘాలు ఆర్థికంగా మరింత స్వయం సమృద్ధి మహిళ సంఘాల బలోపేతమే లక్ష్యం సాధించేలా సూచనలు చేశారు. క్రమం తప్పకుండా పొదుపులు చేసుకొని అంతర్గత రుణాలు తీసుకోవచ్చని, అలాగే బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి ద్వారా కూడా రుణాలు పొందవచ్చని వివరించారు. ప్రతి మహిళ తమ కుటుంబ అవసరాలకు, వ్యాపారాలకు సరిపడేలా ప్రణాళికలు తయారు చేసుకొని వాటి ద్వారా అదనపు ఆదాయం పొందేందుకు కృషి చేయాలన్నారు. వివిధ వ్యాపారాలపై మహిళలకు శిక్షణ ఇప్పించి ఉత్పత్తి చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. వృద్ధుల సంఘాలు, కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సిఆర్పిలు జి. స్వరూప, బి. పూలమ్మ, గ్రామ సంఘాల అధ్యక్షురాలు, సీసీలు, వివో ఏ లు ఉన్నారు.



# అనాజిపురం ఆదర్శ పాఠశాలలో వన్డే చెస్ పోటీలు

## మెదడుకు పదును పెట్టేది చదరంగం: ప్రిన్సిపల్ కోడి లింగయ్య

**పెన్ పహాడ్ మే 17 (జనం సాక్షి):** మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో వేసవి సెలవుల సందర్భంగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ లో భాగంగా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆదివారం సూర్యాపేట రాడికల్ చెస్ అకాడమీ నేషనల్ చెస్ ఛాంపియన్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఒక రోజు చెస్ వర్క్‌షాప్‌ను అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులకు చదరంగంపై ప్రత్యేక అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా చదరంగం బోర్డులను,శిక్షణ మెటీరియల్‌ను అందించారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఇలాంటి సమ్మర్ క్యాంప్‌లలో పాల్గొనడం అభినందనీయమన్నారు చెస్ కేవలం ఒక ఆట మాత్రమే కాదని,అది జీవిత పాఠాలను నేర్పుతుందని కొనియాడారు మన నిత్య జీవితంలో ఎదురయ్యే రకరకాల సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వాటికి ఎలాంటి వ్యూహాలు (ఎత్తుగడలు) రచించాలో చదరంగం ఆట ద్వారా సులువుగా నేర్చుకోవచ్చని తెలిపారు పాఠశాల ప్రిన్సిపల్ కోడి లింగయ్య మాట్లాడుతూ మెదడుకు పని పెట్టి, ఆలోచనా శక్తిని, చురుకుదనాన్ని పెంచే అద్భుతమైన గేమ్ చెస్, విద్యార్థులంతా ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా ఆటలోని మెళకువలను నేర్చుకుని, ఏకాగ్రతను పెంపొందించుకోవాలి. చదువుతో పాటు జీవితంలో కూడా అత్యద్భుతంగా రాణించాలని అన్నారు విద్యార్థులకు చదరంగంలోని ప్రాథమిక సూత్రాలను, గెలుపు వ్యూహాలను క్షుణ్ణంగా వివరించారు సమ్మర్ క్యాంప్‌లో ఇలాంటి మేధోపరమైన ఆటకు ప్రాధాన్యత ఇచ్చి, గ్రామీణ ప్రాంత విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి రాడికల్ చెస్ అకాడమీ చేస్తున్న కృషిని ఉపాధ్యాయ బృందం కొనియాడింది ఈ కార్యక్రమంలో రాడికల్ చెస్ అకాడమీ ప్రతినిధులు లావణ్య, అకాడమీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం సమ్మర్ క్యాంప్ విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# తండ్రి ఆశయం మేరకే రాజకీయాల్లోకి

## -ఘనంగా అంకిరెడ్డి వర్ధంతి వేడుకలు -మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్ నగర్, (జనంసాక్షి) :** తన తండ్రి ఆశయం మేరకే రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజల సమస్యలను పరిష్కారం చేయడమే ధ్యేయంగా, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రతిరోజు కృషి చేస్తానని హుజూర్ నగర్ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎన్ఆర్ఐ విభాగం కన్వీనర్ శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. ఆదివారం హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోని మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో తన తండ్రి గుండ్లపల్లి మాజీ సర్పంచ్ శానంపూడి అంకిరెడ్డి 28 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామ అభివృద్ధికి తన తండ్రి అంకిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని, వారి అడుగుజాడల్లోనే తన వంతుగా అధికారంలో ఉన్నా, లేకున్న గ్రామాభివృద్ధికి చేతనైనంతగా సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మాజీ జడ్పీటీసీ చంద్రకళ సైదిరెడ్డి , మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మఠంపల్లి బీజేపీ పార్టీ అధ్యక్షులు వెంకటశివ, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నేడు మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నేటి నుండి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించబడుతుందని దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించే విశిష్టమైన “సంపూర్ణ వేద పారాయణ కార్యక్రమం” భక్తి శ్రద్ధలతో జరగనుంది. వేద ధ్వని, వేద పారాయణం శ్రవణం చేయుట వలన సకల శుభాలు కలుగును, సకల దోషాలు తొలగును అని శాస్త్ర వచనం. లోక కళ్యాణార్థం, సమస్త ప్రజలకు శాంతి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు, ఈ కార్యక్రమం ఐదు రోజులపాటు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంకాలం వేద పారాయణం, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం భక్తులచే నిర్వహిస్తారని తెలిపారు. భక్తులందరూ ఈ పవిత్ర కార్యక్రమంలో తప్పక పాల్గొని దైవానుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సుమారు రూ.2,00,000/- వ్యయం అవుతుంది. కావున భక్తులందరూ తమ వంతు విరాళములు సమర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమ వివరాలు: ఉదయం 7:00 గంటలకు ? మాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ? వేద పారాయణం, సాయంకాలం 3:00 నుండి 6:00 గంటల వరకు ? వేద పారాయణం, అనంతరం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, తీర్థప్రసాద వినియోగం నిర్వహిస్తారన్నారు. వివరాల కోసం 9440708907 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యం



**సూర్యాపేట (జనంసాక్షి):** ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట పట్టణ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని బిక్కుమల్ల కృష్ణ కోరారు.ఆదివారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసి మాట్లాడారు.పట్టణ ఆర్యవైశ్యులు తనను గెలిపిస్తే ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసి ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వామి బుచ్చయ్య, బిక్కుమల్ల నాగేశ్వరరావు, యుగేందర్, మహంకాళి సోమయ్య, ఉదయశ్రీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన వానరానికి సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు



**కొండమల్లే పల్లి, మే 17 (జనంసాక్షి):** కొండమల్లే పల్లి పట్టణంలోని హైదరాబాదు రోడ్డులో వానరం విద్యుత్ అఘాతంతో ఆదివారం ఉదయం మృతి చెందింది. అటువైపుగా వెళ్లిన యువకులు వానరం మృతి చెందిన విషయాన్ని గమనించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు అక్కడికి చేరుకున్నారు. హిందువులు వానరాన్ని ఆంజనేయ స్వామి రూపంగా కొలుస్తారు. అలాంటి వానరం మృతి చెందడంతో కలత చెంది బాధపడ్డారు. అనంతరం హిందూ సంప్రదాయ పద్ధతిలో వానర మృతదేహానికి కుంకుమ పెట్టి పూలదండలు వేసి పూడ్చారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించారు. వానరం చనిపోవడం బాధాకరమని, తమ చేతుల మీదుగా వానర మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి భూతరాజు దాసు, ఏరుకొండ రాము, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూతరాజు భరత్ కుమార్, నెల్లికంటి గోపి, శివ గౌడ్, సాయి, వెంకటేశ్వర్లు, ఉదయ్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.